తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
13 ఫిబ్రవరి 2026
పేజీలు : 12
Follow :

# నేడే కౌన్సిలర్ అభ్యర్థుల వెలువడనున్న జాతకాలు




- ఎన్నికల ఫలితాలపై అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్
- ఓట్ల లెక్కింపుకు భారీ ఏర్పాట్లు
- అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి నాగేందర్

**చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 12 :** నేడు శుక్రవారం ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. చేర్యాల మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం అన్ని విధాలా ఏర్పాట్లు చేసినట్లు అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ నాగేందర్ తెలిపారు. చేర్యాల మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలోని కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూం, పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని గురువారం సందర్శించారు. ఎన్నికల సామాగ్రి, కౌంటింగ్ సిబ్బందికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు.

**ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం**

శుక్రవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లు లెక్కించిన అనంతరం 1వ వార్డు నుంచి 7వ వార్డు వరకు ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తామని అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి నాగేందర్ తెలిపారు. వెంట వెంటనే ఫలితాలు ప్రకటిస్తామని పేర్కొన్నారు. మొత్తం 7 టేబుల్స్, 2 రౌండ్లు,



మొత్తం కౌంటింగ్ సిబ్బంది 36 మంది, పోలీస్ సిబ్బంది 120 మంది పాల్గొంటారని తెలిపారు. 12 వార్డుల ఫలితాలు మధ్యాహ్నం రెండు గంటల వరకు పూర్తి ఫలితాలు వెలువడుతాయని తెలిపారు.




# లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి






నారాయణపేట ఫిబ్రవరి 12 (జనం సాక్షి): కేంద్ర కార్మిక సంఘాలు, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ,సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపుమేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో వందలాదిమంది మున్సిపల్ పార్క్ దగ్గర సభ నిర్వహించి మహా ర్యాలీగా వీర సావర్కర్ చౌరస్తా మీదుగా సత్యనారాయణ చౌరస్తా కు చేరుకొని అక్కడ జరిగిన నిరసన సభ లో సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామి రెడ్డి మాస్ లైన్ జిల్లా నాయకులు కాశీనాథ్ సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్, టి.యు.సి.ఐ. జిల్లా కార్యదర్శి రాము, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ యాదగిరి రైతుసంఘాల జిల్లా జర్య దర్శులు అంజిలయ్య గౌడ్,ప్రశాంత్, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవింద్‌రాజ్ టి.యుసి ఐ జిల్లా నాయకులు బి నరసింహ మిగతా8లో

# కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12 (జనం సాక్షి): మున్సిపల్ ఎన్నికల్ కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. తూప్రాన్, నర్సాపూర్, రామాయంపేట మున్సిపల్ ఎన్నికల స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఆర్డీవో ,మున్సిపల్ కమిషనర్లతో కలిసి పరిశీలించారు. కౌంటింగ్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. మిగతా3లో

# నాసిరకం భోజనంతో ఇబ్బంది పడుతున్నాం

**భోజనం సరిగా పెట్టడం లేదని రోడ్డెక్కిన విద్యార్థులు...**



నారాయణఖేడ్, ఫిబ్రవరి 12 ( జనం సాక్షి) నిత్యం నాసిరకం భోజనంతో ఇబ్బందులు పడుతున్న ప్రిన్సిపాల్ పట్టించుకోవడంలేదని హాస్టల్ విద్యార్థులు రోడ్ ఎక్కారు. హాస్టల్లో మేను ప్రకారం భోజనం పెట్టడం లేదని, పురుగులా అన్నం, కుళ్లిపోయిన కూరగాయలతో వడ్డించి పెడుతున్నారని జూకల్ శివారులో గల ఎస్టి బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు నిజాంపేట-బీదర్ నేషనల్ హైవే పై మిగతా5లో



## గీతంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు

పటాన్చెరు ఫిబ్రవరి12 (జనంసాక్షి) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు ఈనెల 18, 20 తేదీలలో రెండు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించనుంది. సాంకేతిక నైపుణ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులు, అధ్యాపకులు, స్కాలర్ల పరిశోధనా నైపుణ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేస్తున్నట్టు గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్ (ఏఐ & డీఎస్) విభాగం ఆధ్వర్యంలో ఈనెల 18న 'అనిశ్చితిలో డేటా-ఆధారిత నిర్ణయం తీసుకోవడం' అనే అంశంపై డాక్టర్ బిస్మార్క్ సింగ్ ఆతిథ్య ఉపన్యాసం చేయనున్నారు. అండర్ గ్రాడ్యుయేట్ మిగతా2లో

# పారదర్శకంగా ఓట్ల లెక్కింపు

**కోస్గి, మద్దూరు కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్**




నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 (జనం సాక్షి): మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా చేపట్టాలని లెక్కింపు సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఒకటికి రెండుసార్లు సరి చూసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం ఆమె జిల్లాలోని కోస్గి పట్టణంలోని ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. బుధవారం పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లు ఏ సమయానికి వచ్చాయని, ఎప్పుడు స్ట్రాంగ్ రూమ్‌లో భద్ర పర్చారని, బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ మిగతా3లో



# జల లింగేశ్వర మహోత్సవం

**మహాశివరాత్రికి విద్యాపీఠంలో 14 అడుగుల జలలింగం**

**భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివలింగేశ్వరుని దర్శించుకోవాలి**

**జ్యోతిర్వస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు డాక్టర్ మహేశ్వర సిద్ధాంతి**

సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 12 (జనం సాక్షి) : సంగారెడ్డి మండలం ఫసల్వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా ఈ నెల 15వ తేదీన 14 అడుగుల జల లింగాన్ని ఏర్పాటు చేసినట్లు వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. ఆశ్రమంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 15వ తేదీన ఉదయం ఆరు గంటల నుంచి 16వ తేదీ ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు ఆశ్రమానికి వచ్చిన ప్రతిభక్తుడు జల లింగానికి అభిషేకం చేసే అవకాశాన్ని కల్పించినట్లు చెప్పారు. ఈనెల 12వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ఏడు రోజుల పాటు భక్తులు జల లింగాన్ని దర్శించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో 48 వేల కిలోమీటర్లు తిరిగి 1008 నదుల నుంచి నీటిని సేకరించినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జల లింగాన్ని దర్శించుకోవాలని చెప్పారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి కి ఒక్కోరకమైన శివలింగాన్ని తయారు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో విద్యాపీఠం సభ్యులు తోపాజి అనంత కిషన్ పాల్గొన్నారు

## ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిని కలిసిన మైనార్టీ మజీద్ కమిటీ సభ్యులు



శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 12 జనం సాక్షి.

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని మైనార్టీలకు సంబంధించిన మాసం శాఖాద్రి దర్గా దగ్గర ఉన్న స్మశాన వాటిక చోటు కాంపౌండ్, షెడ్, మజీద్ కమ్యూనిటీ హాల్, పాత స్మశాన వాటిక కాంపౌండ్ గురించి మరి కొన్ని విషయాలను మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డిచర్ల శ్రీహరి రాజు ఆధ్వర్యంలో వనపర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డిని కలిసి తెలియజేశారు. దర్గా దగ్గర ఐమాక్స్ లైట్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల మైనారిటీ ప్రజలు, మజీద్ కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ వహిద్దిన్, క్యాషియర్ హసీఫ్, వార్డ్ మెంబర్ నవీద్, అబ్దుల్ సమీర్, ఎండిఖదీర్,బషీర్,ఖాదర్,షఫీ,ఆఫ్రోస్,సలవాదిన్,అవేజ్,ఖయ్యూం,మస్తాన్ మరియు బహుజన రమేష్, తదితరులు పాల్గొన్నారు

## గీతంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు

విద్యార్థుల విశ్లేషణాత్మక, సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు తెలిపారు. ఇందులో భాగంగా, మధ్యాహ్నం అధ్యాపకులు, పరిశోధనా స్కాలర్ల కోసం పరిశోధనపై చర్చాగోష్ఠిని నిర్వహిస్తున్నామని, వీటిని డాక్టర్ చంద్రశేఖర్ ఉద్దగిరి సమన్వయం చేస్తారని వెల్లడించారు. తన విద్యా కార్యక్రమాలను మరింత విస్తరిస్తూ, గీతం ఫిబ్రవరి 20, **21 తేదీలలో 'క్వాలిటీ బై డిజైన్ (క్యూబీడీ):** ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ప్రయోగాల రూపకల్పన (డీవోఈ)ను సమగ్రపరచడం' అనే అంశంపై రెండు రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. ఔషధ ఆవిష్కరణ, అభివృద్ధి, విశ్లేషణాత్మక శాస్త్రాలు, నాణ్యత హామీ, నియంత్రణ శాస్త్రం వంటి ఔషధ పరిశోధన యొక్క వివిధ దశలలో డీవోఈ, గణాంక సాధనాల వినియోగంపై ఈ కార్యక్రమం దృష్టి పెడుతుందన్నారు.

# కార్మిక రంగానికి ఉరితాళ్లుగా నూతన చట్టాలు..

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరులో దేశవ్యాప్త సమ్మె ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్**

పటాన్చెరు ఫిబ్రవరి 12 (జనంసాక్షి) కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం త్వరలో అమలు చేయబోతున్న నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక రంగానికి ఉరితాళ్లుగా మారబోతున్నాయని.. వీటిని వెంటనే ఉపసంహరించుకోకపోతే కార్మిక వర్గాల నుండి నిరంతర నిరసన ఎదుర్కోవాల్సి వస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న నూతన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం బిఆర్‌టియు ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణంలోని ఐలా కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని ఎమ్మెల్యే జిఎంఆర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలుస్తున్న కార్మిక లోకాన్ని అణిచివేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కార్మికుల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ.. పరిశ్రమలలో యూనియన్లు లేకుండా చేసి.. పెట్టుబడిదారి వర్గాలకు అనుకూలంగా నూతన లేబర్ కోడ్లు రూపొందించిందని దుయ్యబట్టారు. వీటిని అమలు చేసేందుకు 2025 డిసెంబర్ శీతాకాల సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిందని పేర్కొన్నారు.



కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు కార్మికుల సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు శివశంకర్ రావు, కార్మిక నాయకులు నర్రా బిక్షపతి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, పృథ్వీరాజ్, చంద్రశేఖర్, ఆయా పరిశ్రమల కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడీ

- కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలి
- పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలని కచ్చితంగా అమలు చేయాలి

అమీన్పూర్, ఫిబ్రవరి 12 (జనం సాక్షి)

కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను రద్దుచేసి, పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయాలని సిఐటియు నాయకులు నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం రామచంద్రపురం ప్రాంతంలోని ఎక్సెల్ క్రాఫ్ట్ పరిశ్రమ ముందు, ఈఎస్ఐ హాస్పిటల్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కంటే పూర్వమే ఆంగ్లేయుల పాలనకు అప్పుడున్నటువంటి పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను ఈరోజు కేంద్ర ప్రభుత్వం, మోడీ సన్నిహితుల కోసం పెట్టుబడిదారుల కోసం కార్మికులని బలి పశువులు చేస్తూ బానిసలుగా మార్చుతూ కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చారని అన్నారు. 1886లో బడా పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో 8 గంటల పని దినం కోసం పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకుంటే ఈరోజు 12 గంటలు పని చేయాలని మోడీ ప్రభుత్వం నిస్సిగ్గుగా చెప్పడం దుర్మార్గమన్నారు. కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కు లేకుండా, సమ్మె చేసే హక్కు లేకుండా, యజమాన్యాలు ఏది చెపితే అది చేయాలనే ఒక దుర్మార్గపు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మికులని బలి పశువులుగా చేస్తున్నారని ఆవేదన చెందారు. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని, కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి అందరినీ పర్మనెంట్ కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే కాలంలో మోడీ కార్మిక,ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సురేష్, యాదయ్య, రామ్ రెడ్డి, రామ్ చందర్, పోచమ్మ, రామకృష్ణ, ముంతాజ్ కార్మికులు పాల్గొన్నారు.



# పొలంలో తెగిపోయి వేలాడుతున్న విద్యుత్ తీగలు

**పట్టించుకోని విద్యుత్ అధికారులు**

**ప్రమాదాల నుండి కాపాడాలని రైతుల వేడుకోలు**

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 12 : చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని తోకల గట్టుమల్లయ్య, తోకల కొమురయ్య, దొండకాయల కిష్టయ్య, అబ్బు ప్రభాకర్, మండేపల్లి సారయ్య లకు చెందిన రైతుల వ్యవసాయ పొలాల దగ్గర చేతికందేలా విద్యుత్తు తీగలు వేలాడుతూ ప్రమాదానికి నిలయంగా మారాయని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాటు వేస్తుంటే తీగలు తెగి పడడంతో రైతులు, కూలీల మీద పడే ప్రమాదం నుంచి తప్పించుకున్నామన్నారు. మధ్యలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ప్రమాదాల నుండి కాపాడాలని



విద్యుత్ అధికారులకు అనేకసార్లు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మధ్యలో స్తంభం వేసి ప్రమాదం నుండి కాపాడాలని వేడుకున్నారు.

# ఉమ్మడి పాలమూరు జిల్లా మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అనూహ్య విజయం

**బిజెపి సీనియర్ నేతలు నాగురావు నామాజీ**



నారాయణపేట ఫిబ్రవరి 12(జనం సాక్షి): ఉమ్మడి పాలమూరు జిల్లాలో జరిగిన మున్సిపాలిటీ ఎన్ని కల్లో బిజెపి అనూహ్య విజ యం సాధిస్తుందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ స్పష్టం చేశారు.గురువారం నారా యణపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే.రతంగ్ పాండురెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ తో కలిసి మాట్లాడు తూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బిజెపి వైపు నిలి చారని ప్రజల ఆశీస్సులతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో అనూహ్య ఫలితాలు సాధించ బోతున్నామని అన్నారు.

జిల్లాలోని నారాయణ పేట,మక్తల్ అమరిచింత మున్సిపాలిటీలు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తంచేశారు.మిగతా మున్సిపాలిటీల్లో బిజెపి గణనీయమైన సంఖ్యలో వార్డు కౌన్సిలర్ లను గెలుచు కుంటామని అన్నారు. సాక్షాత్తు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి జిల్లాలో మున్సిపోల్ ఫలి తాల్లో బిజెపి సత్తా చాటుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలకు విసిగిన ప్రజలు బీజేపీని ఆదరించారని దాంతో అనూ హ్య ఫలితాలు సాధించ బోతున్నామని అన్నారు. బీజేపీకి సహకరించిన ప్రజలకు, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించిన అధికారులు,పోలీస్ యంత్రాం గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్,మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్,మీడియా ఇంఛార్జి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వేస్లీ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ పరిశీలన

## అదనపు ఎస్పీ ఎస్. మహేందర్

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12 (జనం సాక్షి): మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని వేస్లీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ సెంటర్‌ను మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్ పరిశీలించారు. శుక్రవారం నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టిన భద్రతా ఏర్పాట్లను ఆయన ప్రత్యక్షంగా సమీక్షించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాటు చేసిన మూడు స్థాయిల భద్రత, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ, ప్రవేశ--నిష్క్రమణ ద్వారాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలించారు. అనుమతి లేని వ్యక్తులు స్ట్రాంగ్ రూమ్ వద్దకు చేరకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అభ్యర్థులు, వారి ఏజెంట్లు మరియు ఇతరులు పోలీసులు సూచించిన ప్రదేశాల్లోనే వాహనాలను పార్కింగ్ చేయాలని సూచించారు. కౌంటింగ్ సెంటర్‌లోకి



మొబైల్ ఫోన్లు తీసుకువెళ్లడం పూర్తిగా నిషేధమని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలో పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమల్లో ఉన్నందున అనుమతి లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని తెలిపారు. కౌంటింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ టేబుళ్లు, అభ్యర్థుల ఏజెంట్లకు కేటాయించిన స్థానాలు, మౌలిక సదుపాయాలపై అధికారులతో చర్చించారు. లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా, ఎన్నికల నియమావళి ప్రకారం సజావుగా




సాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రత కొనసాగుతుందని, ప్రజలు, అభ్యర్థులు పోలీసులకు సహకరించాలని అదనపు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వెంట మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, మెదక్ టౌన్ సీఐ మహేష్, ఆర్ఎస్ఐ మహిపాల్, ఎస్ఐ శిరీష తదితర సిబ్బంది పాల్గొన్నారు.




## సీఎం కప్ పోటీల్లో ఊరుకొండ పేట విద్యార్థి ప్రతిభ

**- రాష్ట్ర స్థాయికి ఎంపికైన మల్లేష్‌కు పలువురి అభినందన**

ఊర్కొండ ఫిబ్రవరి 12, (జనం సాక్షి) : నాగర్ కర్నూల్ జిల్లాలో ఈ నేల 10వ తేదీన జరిగినటువంటి చీఫ్ మినీస్టర్ కప్‌లో మండలంలోని ఊర్కొండ పేట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో చదువుతున్న మల్లేష్ 68 కేజీల స్పేరింగ్ (ఫైట్) విభాగంలో పాల్గోని ప్రథమ స్థానం సాధించాడు. త్వరలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయీ కరాటే పోటిలకు ఎంపిక కావడం జరిగింది. ఈ పోటీల్లో పాల్గోని ఎంపీకైనా మల్లేష్ ఉర్కొండ పేట జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. ఇటు చదువుతో పాటు కరాటేలో కూడా రాణిస్తున్నా మల్లేష్‌కి నాగర్ కర్నూల్ జిల్లా కరాటే అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, (మండల విద్యాదికారి) అబ్దుల్ రహీం, పాటశాల ఉపాధ్యాయ బృందం ,కరాటే మాస్టర్ కిరణ్ నాయక్ పలువురు అభినందించారు.

**ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అధిక సీట్లు**



**మెదక్ :** జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని మాసాయిపేట గ్రామ సర్పంచ్ మెదక్ జిల్లా సర్పంచ్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో మంచి మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చైర్మన్ స్థానాలను దక్కించుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే అభ్యర్థుల గెలుపునకు దోహదపడతాయన్నారు ప్రభుత్వం త్వరలో నిర్వహించబోయే జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు

## కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నియమాలను పాటించి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పక్రియ జరగాలన్నారు. కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ పూర్తి చేశామని,రేపు ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అయితుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున శాంతి భద్రతకు భంగం కలుగకుండా చర్యకు చేపడుతున్నామన్నారు. కౌంటింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయా చంద్రారెడ్డి, మెదక్ డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాధ కిషన్,తహాశీల్దార్లు,మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.








## లేబర్ కోడ్‌లను రద్దు చేసేదాకా ఉద్యమం ఆపాము

**-ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు**

గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 12 (జనం సాక్షి) : లేబర్ కోడ్ లను ఆపేదాక ఉద్యమం ఆపమని గద్వాల ఎల్ఐసి బ్రాంచ్ ఆవరణలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారము ఎల్ ఐ సి బ్రాంచి ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం - 2025, వి బి జి - రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించాలని కార్మిక, ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర రాష్ట్ర రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు గురువారము ఎల్ఐసి ఆవరణలో ఎల్ఐసి ఉద్యోగులు 100% ఈ సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ప్రెసిడెంట్ నర్సింగ్, మల్లికార్జున్,రంగయ్య, ఉదయ్ కుమార్,శివశంకర్,శైలేష్, సుదర్శన్ శెట్టి, లక్ష్మీకాంత్ ,మనీష్ ప్రవీణ్ సూరజ్ పద్మ హైదరాబాద్ డివిజన్ లియాఫీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్,బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ,రిటైర్డ్ ఎల్ఐసి ఎంప్లాయ్ కృష్ణయ్య,వెంకట్ రాములు,దేవేందర్ పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి12 జనంసాక్షి

వనపర్తి పట్టణం ఒకటవ వార్డు చెందిన సిపిఎం నాయకుడు చుక్క సత్యం,తుది శ్వాస విడిచినారు. గురువారం వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఇచ్చారు. మాజీ మంత్రి వెంట గంధం పరంజ్యోతి,గంధం విజయ్, డానియల్, మంద రాము, బాలయ్య, తిరుపతయ్య, శ్రీకాంత్, వెంకటయ్య, చిన్న, తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



## పారదర్శకంగా ఓట్ల లెక్కింపు

రూమ్‌లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే భద్ర పరచారు కదా అని అడిగి తెలుసుకున్నారు. అందరి సమక్షంలో ఎన్నికల నిబంధనల ప్రకారమే బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూంలో భద్రపరిచినట్లు మున్సిపల్ కమిషనర్ నాగరాజు కలెక్టర్‌కు తెలిపారు. ఆ తర్వాత కళాశాలలోనే మున్సిపల్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ, విధి విధానాలపై ఆర్వోలు, ఏ ఆర్వోలు, కౌంటింగ్ సూపర్ వైజర్లు అసిస్టెంట్లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. కౌటింగ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆధ్యాంతం పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. ఓట్లను లెక్కించే సమయంలో పార్టీ అభ్యర్థులు, ఏజెంట్లకు స్పష్టంగా చూపించి, చెల్లు బాటు అయ్యే ఓట్లను, చెల్లు బాటు కానీ ఓట్లను చాలా జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. రిటర్నింగ్ అధికారి ఒకసారి ఏదైనా ఓటును ఇన్ వ్యాలుడ్‌గా పరిగణించి నిర్ధారిస్తే .మళ్ళీ ఆ ఓటును పరిగణలోకి తీసుకోకూడదని చెప్పారు.అభ్యర్థులు ఏదైనా కారణాలతో లిఖితపూర్వకమైన నోటీసు ఇస్తేనే రీ కౌంటింగ్‌పై నిర్ణయం తీసుకోవాలని దీనిపై తుది నిర్ణయం రిటర్నింగ్ అధికారి దేనని ఆమె తేల్చి చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో వార్డుల వారీగా అభ్యర్థి తరపున ఒక ఏజెంటు కు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిబంధనలు తూ.చ. తప్పకుండా పాటిస్తూ ఓట్ల లెక్కింపు ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం ఆమె కౌంటింగ్ హాల్ లో టేబుళ్ళ వారీగా రిటర్నింగ్ అధికారి సమక్షంలో శుక్రవారం నిర్వహించే ఓట్ల లెక్కింపు ప్రక్రియ రిహార్సల్స్ చేయించారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు అధికారులందరూ రిపోర్ట్ చేయాలని,7 గంటలకు పార్టీల ఏజెంట్లకు గుర్తింపు కార్డులు జారీ చేసి సరిగ్గా ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ల ఓట్ల లెక్కింపు ప్రారంభించాలన్నారు.ఈ కార్యక్రమంలో కోస్గి మున్సిపల్ ఎన్నికల స్పెషల్ అధికారి, డిఆర్డిఓ మొగులప్ప, తహసిల్దార్ బక్క శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**మద్దూరు మున్సిపాలిటీ కౌంటింగ్ కేంద్రం సందర్శన**

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం మద్దూరు మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టే జూనియర్ కళాశాల (రేనివట్ల రోడ్) లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఇక్కడా మొత్తం 8 టేబుల్ లకు గాను ఒక గదిలో 6 మరో గదిలో రెండు టేబుళ్ళ ను ఏర్పాటు చేయగా అన్ని ఒకే గదిలో ఏర్పాటు చేయాల్సి ఉండేదని కలెక్టర్ అన్నారు. అయితే కళాశాలలో అంత పెద్ద గది లేదని, అందుకే రెండు గదుల్లో ఏర్పాటు చేసినట్లు స్పెషల్ అధికారి సుధాకర్ రెడ్డి తెలిపారు. రెండు గదుల్లో ఏర్పాటు చేసిన 8 టేబుల్స్ ను, ఒక్కో టేబుల్ పై రెండేసి రౌండ్ల ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టేందుకు అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. పక్కనే ఉన్న స్ట్రాంగ్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఓట్ల లెక్కింపు విధుల్లో పాల్గొనే అధికారులు, ఉద్యోగులు దూర ప్రాంతం నుంచి వచ్చేవారు ఎవరైనా ఉంటే వారికి స్థానికంగానే రాత్రి బస ఏర్పాట్లు చేయించాలని, కోస్గి లో దూర ప్రాంతాలకు చెందిన అధికారులకు అక్కడే రాత్రి బస ఏర్పాట్లు చేస్తున్నారని, మద్దూరు లోనూ అదే విధంగా ఏర్పాటు చేయాలనీ ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మున్సిపాల్టీ కమిషనర్ శ్రీకాంత్, మున్సిపల్ మేనేజర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్రేరణ తరగతులు

### - విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా

**వెల్దుర్తి :** పదవ తరగతి పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ పువిద్యార్థి పారిశ్రామికవేత్త నాలా చెరువు రమేష్ గౌడ్ తెలిపారు. గురువారం వెల్దుర్తిజడ్పీహెచ్ఎస్ పదవ తరగతి విద్యార్థులకు రమేష్ గౌడ్ రోల్ మోడల్, ప్రేరణ తరగతులను చెప్పించారు. హెచ్ఎం సాంబయ్య మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు రమేష్ గౌడ్ఒక మంచి రోల్ మోడల్.ఆయన కష్టపడి చదివి, పట్టుదలతో జీవితంలో ఎదిగిన వ్యక్తి. విద్యకు ఇచ్చే ప్రాధాన్యత, క్రమశిక్షణ, మంచి విలువలు ఆయనను ప్రత్యేకంగా నిలబెడతాయన్నారు.అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో నరసింహారెడ్డి, చార్లెస్, అమూల్య, జయసుధ, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ మాసం క్యాలెండర్ ను ఆవిష్కరణ

అమీన్పూర్, ఫిబ్రవరి 12 (జనం సాక్షి) : ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం రంజాన్ మాసం ఉపవాస దీక్షల క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం లకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అపరిచితుల ఫోన్ కాల్ పట్ల అప్రమత్తంగా ఉండండి

### కెనరా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ తుల్జారాం

న్యాల్ కల్, ఫిబ్రవరి 12, (జనం సాక్షి) : గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్ లను వెను వెంటనే స్పందించ కూడదని, ఎట్టి పరిస్థితుల్లో ఓటీపీ నెంబర్ సమాచారం ఇవ్వకూడదని హద్నూర్ కెనరా బ్యాంక్ మేనేజర్ తుల్జారాం ఖాతాదారులు, చరవాణి ఉపయోగించే వ్యక్తులకు పలు సూచనలు, సలహాలిచ్చారు. గురువారం మండలంలోని హద్నూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన బ్రాంచ్ మేనేజర్ అవగాహన కల్పించారు. ఖాతాదారులకు ఏవైనా సందేహాలు ఉంటే నేరుగా బ్రాంచ్ మేనేజర్, సిబ్బందిని కలిసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని మేనేజర్ సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ధనరాజ్, ఖాతాదారులు షకీల్, అశోక్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక హక్కులను కాపాడుకోవాలంటే పోరాటం

రైతుసంఘం జిల్లా అధ్యక్షులు డి.బాల్ రెడ్డి

వీపనగండ్ల, ఫిబ్రవరి 13 (జనం సాక్షి ) సిఐటియు,ఏఐకెఎస్,ఏఐఏడబ్ల్యూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వీపనగండ్ల మండల కేంద్రంలో గురువారం బస్టాండ్ నుంచి పాత బ్యాంకు ఎదురుగా చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.బాల్ రెడ్డి,సిఐటియు మండల కన్వీనర్ బాల గౌడు,గోపల్ దీన్నె గ్రామ సర్పంచ్ కవిత మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సాత్విక సమ్మె నిర్వహించడం జరుగుతుందని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక,రైతు,కూలి వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు.నాలుగు లేబర్ కోడ్ లు అమ్ములు చేసి కార్మికుల హక్కులను తొలగించాలని చూస్తున్నారని అన్నారు.ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు.విద్యుత్ చట్టం సవరణ చేయాలని,రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని,కార్మికుల కనీస వేతనం 26,000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోతే ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.బాల్ రెడ్డి, సి.ఐ.టి.యు మండల కన్వీనర్ బాలగౌడ్,గోపల్ దీన్నె గ్రామ సర్పంచ్ మహిళా సంఘం జిల్లా కోశాధికారి కవిత, ఉపాధ్యక్షురాలు రేణుక,సిఐటియు మండల నాయకులు ఆశన్న,బాలకృష్ణ చారి,రంగస్వామి, రాముడు,రైతు సంఘం నాయకులు ఖాజా హుస్సేన్, ఈశ్వర్,కె.వి.పి.ఎస్ రవి ప్రసాద్,నవీన్,అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు సుగుణ భాయ్,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుజాత, హాస్పిటల్స్ సిబ్బంది నాయకురాలు పార్వతమ్మ, వివిధ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.





# మరియంపూర్‌లో పశువైద్య శిబిరం

### 131 మూగజీవాలకు వైద్య పరీక్షలు, చికిత్సలు



న్యాల్ కల్, ఫిబ్రవరి 12, (జనం సాక్షి) : మండలంలోని మరియంపూర్ గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా పశు గణాభివృద్ధి, పశు సంవర్ధకశాఖ, మండల పశు వైద్యాధికారి డాక్టర్ గణేష్ ఆధ్వర్యంలో గురువారం పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ నాగేశ్వరి ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ మేరకు గ్రామానికి చెందిన వివిధ రకాల 131 మూగజీవాలకు వైద్య పరీక్షలు, చికిత్సల అనంతరం అవసరమైన మందులను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు కాశీనాథ్, గోపాలమిత్ర తుక్కారెడ్డి, వైద్య సిబ్బంది రమేష్, శ్రీనివాస్, పాడి రైతులు జనార్ధన్ రెడ్డి, చంద్రయ్య, ధనరాజ్, హుసేని, తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్ కల్‌లో సిఐటీయు కార్మిక సంఘం రాస్తారోకో



న్యాల్ కల్, ఫిబ్రవరి 12, (జనం సాక్షి) : ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక చట్టాన్ని కాలరాసే విధంగా నూతన చట్టాన్ని తీసుకువచ్చిన చట్టాన్ని రద్దుచేసి పాత కార్మిక చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ మండల కార్మిక సంఘం శ్రేణులు రాస్తారోకో చేపట్టారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం న్యాల్ కల్ లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద కార్మిక సంఘం శ్రేణులు రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళాన్ని వినిపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక (300 మంది కార్మికుల ఉంటేనే కార్మిక సంఘం) చట్టాన్ని వెంటనే నిలిపివేసి పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్మిక సంఘం శ్రేణులు సంగయ్య, ఆనంద్, కిష్టన్న, సునీల్, బాబు, ఖరీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

### కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

గద్వాల టౌన్ ఫిబ్రవరి12(జనంసాక్షి) భారత రాజ్యాంగ విలువలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నిస్తున్న బిజెపి ప్రయత్నంను అడ్డుకుందామని డిసిసి అధ్యక్షులు రాజీవ్ రెడ్డి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేరు నరసింహ గద్వాల పట్టణంలోని పాతబస్తాండ్ సమీపంలో నిర్వహించిన కార్మిక వర్గానికి ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాపాడటంలో పూర్తిగా విఫలమై, కార్మిక వ్యతిరేక విధానాలతో చట్టాలను అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు.కార్మికుల ఉపాధి,భద్రత, జీవనాధారాలను దెబ్బతీసేలా తీసుకొచ్చిన లేబర్ కోడ్స్,ఉపాధి హామీ కూలీలకు నష్టం కలిగించే వి.బి. రామ్‌జీ చట్టం,రైతు వ్యతిరేక జాతీయ విత్తన చట్టం,విద్యుత్ సవరణ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు ఆశ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ, సునీత,అంగన్వాడీలు,హమాలీలు గ్రామపంచాయతీ, ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లు,మధ్యాహ్నం భోజనం వర్కర్లు,మున్సిపల్ తదితర రంగాల కార్మికులు పాల్గొన్నారు.



# 15న సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు తరలిరండి

## పిలుపునిచ్చిన గిరిజన నాయకులు



శివ్వంపేట ఫిబ్రవరి 12 జనంసాక్షి:గిరిజనుల ఆరాధ్య దైవం సత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ యొక్క 288వ జయంతినీ పురస్కరించుకొని నిర్వహించే జన్మదిన వేడుకలకు శివ్వంపేట మండలంలోని బంజారా తండాలనుండి ప్రతి గిరిజన సోదరులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఉప సర్పంచ్ లు అదేవిధంగా గిరిజన సంఘం నాయకులు, మహిళలు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున తరలి రావాలని ఆలయ కమిటీ సభ్యులు గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం నర్సాపూర్ తాలూకా అధ్యక్షులు సూర్యం చౌహన్, జిల్లా నాయకులు రాజేందర్ నాయక్ హరిజన నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్, గేమ్సు నాయక్, వినోద్ నాయక్, సర్పంచ్ ఆంజనేయులు, సర్పంచ్ విజయ నాయక్, విక్కీ తండా సర్పంచ్ దేవుని నాయక్, సీతారాం తండా సర్పంచ్ రాజేందర్, రాంచందర్ నాయక్ విజయ్ సింగ్, రమేష్, జగన్, దాస్రు నాయక్, సంతోష్ నాయక్ లు మాట్లాడుతూ ఆదివారం శివ్వంపేట మండలం చిన్నగొట్టి ముక్ల విద్యుత్ సబ్ స్టేషన్ పక్కన జరిగే సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలనీ గిరిజన నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో బంజారా, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడలను వెంటనే రద్దు చేయాలి

## రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజయ్య



కొండాపూర్ ఫిబ్రవరి 12 (జనం సాక్షి)

మండల కేంద్రంలోని సిఐటియు ఆఫీసు నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి తహసిల్దార్‌కి వినతి పత్రం ఇచ్చారు. పేద రైతుల ఉపాధి కూలీల పొట్ట కొడుతుంది. మోడీ ప్రభుత్వం ఒకపక్క ప్రజా సంక్షేమం అంటూ మరోపక్క కార్పొరేట్ శక్తులకు వేల కోట్ల రూపాయలు కట్టబెడుతున్నారు. 2005 విద్యుత్ సవరణ బిల్లు, విత్తన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలనీ డిమాండ్ చేశారు. అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి ఏసుమణి, మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు మరియు స్కీం కార్మికులతో సహా కార్మికులందరికీ జాతీయస్థాయిలో కనీస వేతనం నెలకు 26,000 ఇవ్వాలని జీవో చెబుతున్న ప్రక్కన బెట్టి కార్మికులకు అడపదడప జీతాలు ఇస్తున్నారు అంగన్వాడీలను సర్పంచులకు అప్పజెప్పే ప్రయత్నలు ప్రభుత్వాలు చేస్తున్నాయని కనుక వెంటనే దానిని విరమించుకోవాలి హెల్త్ ఇన్సూరెన్స్ కార్డుల ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గ్రామ కమిటీల సమన్వయ కన్వీనర్ ప్రవీణ్ కుమార్, నాయకులు బాబురావు, ఆశ వర్కర్ తుల్జమ్మ,అమూర్తమ్మ, శీను, గ్రామపంచాయతీ అధ్యక్ష కార్యదర్శులు వెంకయ్య, విజేందర్, రైతులు అంజయ్య, రత్నయ్య, గోపాల్ పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు ఉండొద్దు

### - మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

పాపన్నపేట, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) : మహా శివరాత్రి సందర్భంగా మెదక్ జిల్లా ఏడుపాయలలో ఫిబ్రవరి 15 నుండి 17 వరకు వనజాతర జరగనుంది. గురువారం జాతర ఏర్పాట్లను మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించారు. ప్రధాన ఆలయం ముందు నది పాయలో శివలింగం ప్రతిమ ఏర్పాటు చేసే ప్రాంతం,లడ్డు పులిహోర ప్రసాద విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. వనదుర్గా క్షేత్రం లోని పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పనులు చేపట్టాలని,సిబ్బందికీ తగు సూచనలు చేశారు. ఆలయ ఈఓ వీరేశం, సిబ్బంది సూర్య శ్రీనివాస్ ఉన్నారు.



# నాసిరకం భోజనంతో ఇబ్బంది పడుతున్నాం



రోడ్డుపైన ధర్నా చేసి నిరసన తెలిపారు.

ఉదయం అన్నం పెట్టిన ప్లేట్లతో రోడ్డుపైకి వచ్చి అన్నం పడేసి నిరసన తెలిపారు. వసతి గృహంలో మెను ప్రకారం భోజనం పెట్టకుండా , ఉడికి ఉడకని అన్నం పెడుతున్నారని విద్యార్థులు ఆవేదనంతో తెలిపారు. హాస్టల్లో పురుగులా అన్నం, కుళ్లిపోయిన కూరగాయలతో వంటండిచ్చి పెడుతున్నారని వాపోయారు. మెన్ ప్రకారం భోజనం పెట్టకుండా ఇష్టానుసారంగా పెట్టి మాకు తినకుండా చేస్తున్నారని నెల రోజుల నుంచి ఇదే పరిస్థితి నెలకొంది వారు ఆవేదన వ్యక్తం చేశారు. పులుసు చారు తో అన్నం పెట్టడంతో తినలేకపోతున్నామన్నారు. రోజు అన్నంలో ఉడకని అన్నంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. బాత్రూంలు కూడా సరిగా లేవని, హాస్టల్ చుట్టూ అపరిశుభ్రత నెలకొందన్నారు. ఈ విషయంపై అధికారులకు నెల రోజుల నుంచి నాణ్యమైన భోజనం పెట్టడం లేదని తెలిపిన ఇప్పటివరకు ఒక్క అధికారులు పట్టించుకున్న దాఖలు లేవని అన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరడంతో ఉద్రిక్తత నెలకొంది. విద్యార్థులకు పోలీసులు నచ్చ చెప్పారు. సంఘటన స్థలానికి డిఎస్పి వెంకట్ రెడ్డి, సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై శ్రీశైలం చేరుకొని విద్యార్థులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని తెలపడంతో నిరసన విరమించుకున్నారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు సబ్ కలెక్టర్ ఉమా హారతి వద్దకు తీసుకెళ్లారు.



# ప్రతి బ్యాంకు ఖాతాదారుడుకేవైసీ చేసుకోండి

### - లీడు డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాసరావు

మల్దకల్ ఫిబ్రవరి 12 (జనంసాక్షి)ప్రతి బ్యాంక్ ఖాతాదారుడు తమ ఖాతాకు సంబంధించిన కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాసరావు సూచించారు. గురువారం మల్దకల్ మండలంలో నాగర్ దొడ్డి గ్రామంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు బ్యాంకింగ్ సేవలపై ప్రత్యేక అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బ్యాంక్ ఖాతాదారుడు తమ ఖాతాకు సంబంధించిన కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గుర్తు తెలియని వ్యక్తులతో ఓటీపీలు,పిన్ నంబర్లు, బ్యాంక్ వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని తెలిపారు.అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే సమీప బ్యాంకు అధికారులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, కే వెంకటేశ్వరమ్మ సత్యన్న,పంచాయతీ కార్యదర్శి తిరుమలయ్య, వివిధ బ్యాంకుల అధికారులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ సేవలు ఈ కేవైసీ పై అవగాహన



మల్దకల్ ఫిబ్రవరి 12 (జనంసాక్షి)బ్యాంకింగ్ లావాదేవీలు నిరంతరాయంగా కొనసాగాలంటే ప్రతి ఖాతాదారుడు కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని ఎల్డీఎం శ్రీనివాసరావు సూచించారు. గురువారం మల్దకల్ మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంకు ఖాతాదారులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు.లీడ్ బ్యాంక్ మేనేజర్ (ఎల్డీఎం) శ్రీనివాసరావు నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో బ్యాంకింగ్ సేవలు,ఈ-కేవైసీ ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల్లో బ్యాంకింగ్ సేవలు,డిజిటల్ భద్రత,ఈ-కేవైసీపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ప్రతి బ్యాంక్ ఖాతాదారుడు తమ ఖాతా సక్రియంగా కొనసాగాలంటే తప్పనిసరిగా ఈ-కేవైసీ అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. కేవైసీ పూర్తి చేయని పక్షంలో భవిష్యత్తులో బ్యాంకింగ్ లావాదేవీలకు అంతరాయం కలిగే అవకాశం ఉందని తెలిపారు.ఆధార్ అనుసంధానం ద్వారా భద్రతను పెంచుకొని బ్యాంక్ అందించే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సుమారు రెండు కిలోమీటర్ల మేర సాగిన ఈ వాకథాన్‌లో బ్యాంక్ మేనేజర్ నరేష్ యాదవ్,ఇతర సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలపై క్రౌన్ బీర్ కార్మికుల సమ్మె

కొండాపూర్ ఫిబ్రవరి 12 (జనం సాక్షి)

మండల పరిధిలోని క్రౌన్ బీర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కార్మికులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారులేబర్ కోడుతో ఈఎస్ఐ, పిఎఫ్, గ్రాట్యుటీ పింఛన్లకు దూరమవుతారని ఆందోళన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ పరమేష్,వైస్ ప్రెసిడెంట్ సుధీర్ రెడ్డి,ఆర్గనైజర్ సెక్రెటరీ శివయ్య,ట్రెజరర్ శ్రీధర్, మల్లేశం ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ ఎర్రోళ్ల రవి,పి రమేష్, విష్ణు,నాయిని రమేష్,కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేశారు.





## కృష్ణాలో సిసి రోడ్డు,డ్రైనేజీ పనులు ప్రారంభం

కృష్ణ, ఫిబ్రవరి 12 (జనం సాక్షి): మండల కృష్ణ గ్రామంలోని ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరు అయిన నిధులతో 8వ వార్డులోని సీసీ రోడ్ డ్రైనేజీ పనులను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, సర్పంచ్ ఎస్ నగేష్, ఉప సర్పంచ్ రేష్మ, 8వ వార్డు సభ్యురాలు నౌషాద్ బాను, ఇతర వార్డు సభ్యులు, కార్యదర్శి నర్సింహ, కాంట్రాక్టర్, వార్డు ప్రజలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహబత్ పూర్‌లో పాఠశాల ప్రహరీ గోడ పనుల ప్రారంభం



రాయికోడు, ఫిబ్రవరి 12,(జనం సాక్షి) మండల పరిధిలోని మహబత్పూర్ గ్రామంలో గురువారం 10 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో మంజూరైన పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ లక్ష్మణ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాయిపల్లి కృష్ణ లు, టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ దేవయ్య, పంచాయతీ కార్యదర్శి తోపాటు వార్డు సభ్యులు సంతపాటిల్, నాయకులు నాగయ్య, ప్రభు, పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాసేందుకు కేంద్రం కుట్ర

హత్నూర, ఫిబ్రవరి 12 (జనం సాక్షి)
కార్మిక హక్కులను కాలరాసేందుకు మోదీ సర్కార్ కుట్ర పన్నుతుందని సిఐటియు నాయకులు శేఖర్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం మండలంలోని దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కార్మికులు నిరసన వ్యక్తం చేశారు.దశాబ్దాల పోరాటం ఫలితంగా సాధించుకున్న 27 కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తూ కేంద్ర ప్రభుత్వం వాటిని నాలుగు లేబర్ కోడ్ చట్టాలుగా మార్చిందని వారు మండిపడ్డారు. నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేసేవరకు అసంఘటిత కార్మికులమంతా ఐక్య పోరాటానికి దిగుతామని హెచ్చరిక చేశారు.కార్యక్రమంలో నాయకులు,మంగ తదితరులు పాల్గొన్నారు.



# శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

అమీన్పూర్, ఫిబ్రవరి 12(జనం సాక్షి) రాష్ట్రంలోనే ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి క్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు సిద్ధం చేశామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఐదు రోజులపాటు నిర్వహించనున్న ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా స్థానిక భక్తులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు నాలుగు లక్షల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉందని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సామాన్య భక్తులకు ఎటువంటి



ఇబ్బందులు తలెత్తకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఐదు రోజులపాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసేందుకు ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా క్యూలైన్లు సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్వామి దర్శనానికి వచ్చే భక్తులందరూ అధికారి యంత్రాంగానికి సంపూర్ణ సహకార అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, తహసిల్దార్ వెంకటేష్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, సిఐ నరేష్, ఆలయ ఈవో శశిధర్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహా గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో ముందుకు

- రూ. 50 కోట్లతో అచ్చంపేటలో మూడో ఆక్వా కల్చర్ కేంద్రం ఏర్పాటు : రాష్ట్ర మంత్రి వాకిలి శ్రీహరి
- అచ్చంపేటలో ఎమ్మెల్యేతో కలిసి అభివృద్ధి పనులకు శ్రీకారం



అచ్చంపేట ఫిబ్రవరి12 (జనం సాక్షి): రాష్ట్రంలోని మదిరాజులకు కాంగ్రెస్ పాలనలో సరైన న్యాయం జరుగుతుందని రాష్ట్ర మంత్రి వాకిలి శ్రీహరి పేర్కొన్నారు. తమది ప్రజా ప్రభుత్వ పాలనను స్పష్టం చేశారు. గతంలోని ప్రభుత్వాలు ముదిరాజులను అభివృద్ధి పరంగా నిర్లక్ష్యం చేసి ఓటు బ్యాంకుగా చూశాయని విమర్శించారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో గురువారం ఆయన పర్యటించారు. అచ్చంపేటలో నీ శనగకుంట వద్ద రూ. 1.78 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి ప్రారంభించారు. అలాగే పట్టణంలో పల వార్డుల్లో అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుట్టారు.

అనంతరం అచ్చంపేట మండలం చందాపూర్ సమీపంలోని చంద్ర సాగర్ వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. అచ్చంపేట ప్రాంతంలో రాష్ట్రంలోనే మూడో ఆక్వా కల్చర్ సెంటర్ నిర్మాణం కోసం రూ. 50 కోట్లు మంజూరు చేస్తున్నానని మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి ప్రకటించారు. ఎన్నో ఏళ్లుగా పాలకులు రాష్ట్రంలో ముదిరాజుల సంఖ్య ఎక్కువగా ఉందని కాకి లెక్కలు చెప్పుకుంటూ వచ్చారు.. దానిని నిజం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి జనగణ రాష్ట్రంలో చేపట్టిన తర్వాత ముదిరాజుల ప్రాధాన్యతను వారి ఆర్థిక స్థితిగతులను మరింత మెరుగుపరిచేలా ముదిరాజు బిడ్డకు సముచిత స్థానం కల్పించారని అందుకు సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**మంత్రి పదవి ఇచ్చిన ఏకైక సీఎం**

గత పాలకులు ముదిరాజులను కేవలం ఓటు బ్యాంకుగానే పరిగణించారని మంత్రి ధ్వజమెత్తారు. జనాభాలో అధిక భాగంగా ఉన్న సముచిత స్థానం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ముదిరాజులకు మంత్రి పదవి తోపాటు అన్ని శాఖల తో పాటు ముదిరాజ్ శాఖ కూడా చైర్మన్ పదవి ఇచ్చింది ఏకైక సీఎం అని మంత్రి కొనియాడారు.

మన స్థితిగతులను మార్చేందుకు ప్రభుత్వము తరపున బిడ్డగా నేనున్నానని అందుకు మన పిల్లలను ఉన్నత విద్యకు చదివించేందుకు అన్ని శాఖల సహకారాలు అందజేస్తానని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించి.. ఆర్థిక వృద్ధి పొందేందుకు పని చేయాలని సూచించారు. అలాగే రాష్ట్రంలో మూడో అతిపెద్ద ఆక్వా కల్చర్ సెంటర్ ను అచ్చంపేట ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు రూ. 50 కోట్లు మంజూరు చేస్తున్నామన్నారు.

ఎమ్మెల్యే కావలసిన స్థలాన్ని దాదాపు 100 ఎకరాల స్థలం కేటాయిస్తామన్నారు. చంద్ర సాగర్ వద్ద ప్రస్తుత నూతన టెక్నాలజీతో రూ. 50 లక్షలతో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని అన్ని హంగులతో ఏర్పాటు చేసేందుకు ఇక్కడి నుంచి మంజూరు చేస్తున్నానని మత్స్యకారులకు హామీ ఇచ్చారు.

వైయస్సార్ పార్కుకు మరో రెండు కోట్లు, మినీ స్టేడియంకి నిధులు, అచ్చంపేట పాల ఉత్పత్తి కేంద్రానికి మరో 30 వేల లీటర్ల చిల్లింగ్ చేసే యంత్రాన్ని మంజూరు చేస్తున్నానని రానున్న బడ్జెట్లో రూ. 2-3 వేల కోట్లు కేటాయించేలా కసరత్తు చేస్తున్నామన్నారు.

**ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన భయపడను**

తనపై ఎన్ని కుట్రలు చేసిన భయపడనని మంత్రి పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డిండి ప్రాజెక్టులో అచ్చంపేట నియోజకవర్గం లోని మత్స్యకారులకు అధిక ప్రాధానత ఇవ్వాలని మంత్రిని కోరారు. నియోజకవర్గంలో అభివృద్ధి పరులకు అధిక నిధులు కేటాయించాలని అభ్యర్థించారు. ఆయాచోట్ల నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, కమిషనర్ మురళి, మేనేజర్ రమేష్ నాయక్ ఏ ఈ రాజ్యా నాయక్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత మల్లేష్, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పటిష్ట బందోబస్తు






మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12 (జనం సాక్షి): మున్సిపాలిటీలకు సంబంధించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం తూప్రాన్‌లోని నోబెల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో నిర్వహించబడనున్న సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బందితో మూడంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. లెక్కింపు కేంద్రం పరిసర ప్రాంతాల్లో భారతీయ న్యాయ సంహిత ( బి ఎన్ ఎస్ ఎస్ ) సెక్షన్ 163 (సెక్షన్ 144) ప్రకారం నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని తెలిపారు. లెక్కింపు కేంద్రానికి హాజరయ్యే అభ్యర్థులు మరియు ఎన్నికల ఏజెంట్లు జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన గుర్తింపు కార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. అగ్గిపెట్టెలు, లైటర్లు, ఇంక్ బాటిల్స్, పేలుడు పదార్థాలు లేదా భద్రతకు ముప్పు కలిగించే ఏవైనా వస్తువులు లెక్కింపు కేంద్రంలోకి తీసుకురావడం పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. తనిఖీలు నిర్వహించే భద్రతా సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఫలితాల అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు కాల్చడం వంటి కార్యక్రమాలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని గెలిచిన మరియు ఓడిన అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపిస్తామని హెచ్చరించారు.లెక్కింపు కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు, క్యూఆర్‌టీల , స్ట్రైకింగ్ ఫోర్సులు సిద్ధంగా ఉంచినట్లు అదనపు ఎస్పీ తెలిపారు. ప్రజలు శాంతియుత వాతావరణాన్ని కాపాడుతూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వెంట డియస్పి రంగా నాయక్, సీఐ రంగా కృష్ణ, ఎసై గంగారాజు, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# భక్తజన సందోహం శ్రీ గురుపీఠం



శివ్వంపేట ఫిబ్రవరి 12 జనంసాక్షి : శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ పంచవటి అలాగే షిరిడి సాయిబాబా దేవాలయానికి గురువారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దత్తాత్రేయ మహాస్వామి, షిరిడీ సాయిబాబా దేవతమూర్తులను దర్శించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ హైకోర్టు న్యాయవాది, శ్రీ గురుపీఠం ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ మహాస్వామి పంచాయతనంలో దత్తాత్రేయ పంచాక్షరితో అభిషేకం, అర్చన ఆరతి, అలాగే షిరిడి సాయిబాబా ఆలయం లో అభిషేకం, అష్టోత్తరం అర్చన, హారతి అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు బాబాకు మధ్యాహ్న హారతి ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈనెల 15న మహాశివరాత్రి సందర్భంగా ఉదయం బాబాకు కాకడ హారతి అనంతరం సాయినాథునికి ఉద్యాభిషేకం, క్షీరాభిషేకం జలాభిషేకం ఉంటుందని ఆయన తెలియజేశారు. అదే రోజు దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం లో ఉదయం నుండి నిరంతరంగా రుద్రాభిషేకం శివ పంచాయతనం అభిషేకం అర్చనలు, హారతులు, భజన లు నిర్వహించబడుతాని శివకుమార్ గౌడ్ వెల్లడించారు. కాబట్టి భక్తులు పరమ పవిత్రమైన శివరాత్రి రోజున త్రిమూర్తుల రూపంలో గల పరమేశ్వరుని దర్శించుకుని శివాభిషేకంలో పాల్గొని తరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పూజలు ముగిసిన తర్వాత శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రమణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజం భిక్షపతి యాదవ్ లతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# విధుల్లో నిష్పక్షపాతంగా... నిబద్ధతతో వ్యవహరించాలి



జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12 (జనం సాక్షి): మెదక్ మున్సిపాలిటీ కౌంటింగ్ ప్రక్రియ శుక్రవారం జరగనున్న నేపథ్యంలో వేస్లీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌంటింగ్ సెంటర్‌లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కౌంటింగ్ సెంటర్‌లోకి ప్రవేశించే ప్రతి వ్యక్తిని కచ్చితంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. చెల్లుబాటు అయ్యే అనుమతిపత్రాలు ఉన్నవారికే ప్రవేశం కల్పించాలని, ఇతరులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని స్పష్టం చేశారు. మహిళా అభ్యర్థులను మహిళా సిబ్బందిచే మాత్రమే తనిఖీ చేయాలని ప్రత్యేకంగా సూచించారు. మొబైల్ ఫోన్లు, ఇతర పరికరాలను కౌంటింగ్ సెంటర్‌లోకి అనుమతించబోమని తెలిపారు. భద్రతా పరంగా విధించిన నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిష్పక్షపాతంగా, నిబద్ధతతో వ్యవహరించాలని, ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు. అభ్యర్థులు మరియు వారి ఏజెంట్లు పోలీసులచే కేటాయించిన ప్రదేశాల్లో మాత్రమే వాహనాలు పార్క్ చేయాలని సూచించారు. భద్రతా సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 163 అమలులో ఉంటుందని, నాలుగురికి మించి గుంపుగా చేరడం నిషేధమని తెలిపారు. ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు కాల్చడం, ఊరేగింపులు నిర్వహించేందుకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. గొడవలు, అల్లర్లు సృష్టించే వారిపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ శాంతి, సామరస్య వాతావరణాన్ని కాపాడుతూ ఎన్నికల ఫలితాలను పరస్పర గౌరవంతో స్వీకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.





## కెసిఆర్‌ను కలిసిన బాలమల్లు

సిద్దిపేట బ్యూరో ఫిబ్రవరి 12, (జనం సాక్షి) : బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ టిజిఐఐసి చైర్మన్ గ్యాదరి బాలమల్లు పుట్టినరోజు సందర్భంగా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో తెలంగాణ తొలి సిఎం కెసిఆర్ కలిశారు. ఈ సందర్భంగా బాలమల్లు కు కెసిఆర్, హరీష్ రావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల వర్ధిల్లాలని ఆశీర్వదించారు.

## ఆవంచలో మహిళా సంఘ భవనానికి భూమి పూజ



నర్సాపూర్, ఫిబ్రవరి 12, (జనం సాక్షి) : నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో 10 లక్షల నిధులతో నిర్మించనున్న మహిళా సంఘం భవన నిర్మాణానికి గురువారం గ్రామ సర్పంచ్ ప్రవంతి కరుణాకర్ చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిష్టయ్య, వార్డు సభ్యులు గండెమ్మ, కరీం, ప్రభుదాస్, నవీన్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశం, మహిళా సంఘం సిఏ మల్లేశ్వరి తదితరులు ఉన్నారు.

## టేకూర్ పాఠశాలకు ప్రహరీ నిర్మాణం

న్యాల్ కల్, ఫిబ్రవరి 12, (జనం సాక్షి) : జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలోని టేకూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులను ప్రారంభించారు. రూ:10 లక్షలతో చేపట్టనున్న పనులను గ్రామ సర్పంచ్ సంగీత భూమిపూజ చేసి గురువారం పనులను ప్రారంభించారు. చేపట్టనున్న ప్రహరీ నిర్మాణ పనులను త్వరితగతిన, నాణ్యతగా చేపట్టాలని మండల పంచాయతీ రాజ్ అధికారి మహేష్ సర్పంచ్ కు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మైపాల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి విగ్నేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కే.భాస్కర్ రెడ్డి, నాగేశ్వర్, బక్కయ్య స్వామి, నబిసాబ్, మచ్చేందర్, సూర్యకాంత్, రమేష్, దుర్గదాస్, తదితరులు పాల్గొన్నారు.





## నర్మెట్ట గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు



నంగునూర్ ఫిబ్రవరి 12 (జనం సాక్షి) మండల పరిధిలోని నర్మెట్ట గ్రామంలో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా గ్రామపంచాయతీకి అనుసంధానంగా 27 నూతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ శనిగరం స్వాతి- బాబు అన్నారు. గురువారం రోజు గ్రామపంచాయతీ ఆవరణలో సిసి కెమెరాలను ప్రారంభించి మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విక్రం పంచాయతీ సెక్రెటరీ సురేష్ రెడ్డి వార్డు సభ్యులు పుర్ర రాజు ,గంధమాల శ్రీకాంత్ , వంశీ ప్రదీప్ గౌస్ , సిసి కెమెరా బృందం ,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**– బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి**



వెల్దండ ఫిబ్రవరి 12 ( జనంసాక్షి ): నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల కేంద్రానికి చెందిన మట్ట సత్యమ్మ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, అధైర్య పడకూడదు అండగా ఉంటామని మనో ధైర్యాన్ని కల్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలను ఆర్థిక సహాయం కింద అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లింగం, చలి చీమల నిరంజన్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, వార్డు సభ్యులు సిర్సనగండ్ల శేఖర్, టిఆర్ఎస్ యువ నాయకులు వెంకటయ్య, కట్ట అనిల్ కుమార్, సంజీవ పాల్గొన్నారు.

## శివ స్వాములకు పండ్లు పంపిణీ

వెల్దండ ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :
శ్రీశైల పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వాముల వారిని దర్శించుకోవడానికి పాదయాత్రగా వెళుతున్న శివ స్వాములకు బొల్లంపల్లి గ్రామానికి చెందిన పాలకూర్ల నవీన్ కుమార్, అతని మిత్రుడు జువ్వగాని శ్రీహరి గౌడ్ ల ఆధ్వర్యంలో మార్గ మధ్యలో జూపల్లి గ్రామ శివారులో గురువారం స్వాములకు పండ్లు, త్రాగునీరు, మధ్యాహ్న ఆహారం (బిక్ష) సమకూర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శివ స్వాములకు సేవ చేయడం తమ అదృష్టమని, వారి యాత్రకు సహకరించడం ఎంతో పుణ్యమని ,భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.



# మధ్య 'ప్రాణం' మహానష్టం

**ఏరులై పారుతున్న నాటుసారా**



వెల్దండ ఫిబ్రవరి 12 ( జనంసాక్షి ) : నాగర్ కర్నూల్ జిల్లాలోని కొన్ని తండాల్లో అక్రమంగా నాటు సారా రవాణా జరుగుతుంది. మద్యం ధరలు పెరగడంతో కొన్ని గ్రామాలు, గిరిజన తండాల ప్రజలు నాటు సారా తాగుతూ.. అనారోగ్యానికి గురవుతున్నారు. కొంతమంది ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఎక్సైజ్ శాఖ అధికారులు ఆయా స్థావరాలపై దాడులు విస్తృతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. వెల్దండ మండలంలోని కొన్ని గ్రామాలలో నాటు సారా తయారీ విచ్చలవిడిగా చేస్తున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం బొల్లంపల్లి గ్రామంలో ఓ కుటుంబం తాగుడుకు బానిసై అందరూ చనిపోవడం జరిగింది. కొన్ని గ్రామాల్లో యువత సారా తాగడంతో 30 సంవత్సరాల లోపు వారే చనిపోవడం గానీ, అనారోగ్యానికి గురవడం జరిగిందని, సార తయారీ కేంద్రాలపై విస్తృత దాడులు చేసి.. మద్యపాన మహామారి నుండి గ్రామాలను రక్షించాలని మహిళలు కోరుతున్నారు.

# లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి








అధ్యక్ష్త వహించగా అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు శశికళ కార్యదర్శి శివకుమారి, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణి కార్యదర్శి అనురాధ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్, సి ఐ ట్.యు.జిల్లా ఉపాధ్యక్షులు జోషి, చేపల సంఘం డైరెక్టర్ పుంజనూరు ఆంజనేయులు,విఓఎ. సంఘం జిల్లా అధ్యక్షులు భీమేష్ ,ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుల సంఘం ప్రసాద్,గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు లక్ష్మణ్ నర్సింహ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు చెన్నప్ప మాట్లాడారు.

**కార్మికుల హక్కులను కాల రాస్తున్న కేంద్ర ప్రభుత్వం**
**చిన్నంబావి ఫిబ్రవరి 12 జనం సాక్షి**
కార్మికుల హక్కులను కాలరాస్తున్న బిజెపి విధానాలను అడ్డుకుందామని సిఐటియు మండల కార్యదర్శి ఎం. వెంకటేష్ అన్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల సమ్మెలో భాగంగా చిన్నంబావి మండల కేంద్రంలో సిఐటియు,టియుసిఐ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక చట్టాల సవరణ ద్వారా భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం వంటి అంశాలను ధ్వంసం చేసేందుకు బిజెపి చేస్తున్న కుటిల యత్నాలను కార్మిక వర్గం ఐక్యంగా ఉండి అడ్డుకోవాలన్నారు. సిఐటియు నాయకులు అక్తర్ పాషా, టి యు సి ఐ నాయకులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టండి**

**ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె అశోక్**
**చేర్యాలలో సార్వత్రిక సమ్మె ఏఐటీయూసీ నిరసన**

**చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 12 :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను త్రిప్పి కొట్టాలని ఏఐటీయూసీ (బీఓసీ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం మండలంలోని గుర్జకుంట క్రాస్ కొమురవేల్లి కమాన్ వద్ద జాతీయ రహదారిపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె అశోక్ మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కుడిక్యాల బాల్ మోహన్,సీపీఐ డివిజన్ నాయకుడు వలబోజు నర్సింహా చారి, సిపిఐ మండల కోశాధికారి నంగి కనకయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు గూడెపు సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య**



జనంసాక్షి ఫిబ్రవరి 12 నర్సాపూర్
కేంద్ర ప్రభుత్వ తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానా లు నశించాలంటూ అదేవిధంగా ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని ఎన్ పి ఆర్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అడివయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం నర్సాపూర్ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె సందర్భంగా చిల్డ్రన్స్ పార్క్ నుంచి నర్సాపూర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం. అడివయ్య మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బీఎస్పీ పార్టీ నాయకులు జనార్దన్ గౌడ్,,. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్నపూర్ణ, నాయకులు నర్సింలు, షుకూర్, లింగం, చెంద్రయ్య, నాగరాణి, రాములు, రుబ్బీపాల్గొన్నారు.

# అపర సంజీవినిల 108 అంబులెన్స్ సేవలు

**ఆపదలో ఆదుకుంటున్న 108 అంబులెన్స్ లు**

**ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి**



కృష్ణ, ఫిబ్రవరి 12 (జనం సాక్షి): ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 108, 102 అంబులెన్సు అత్యుత్తమంగా పనిచేస్తున్నాయని అపర సంజీవనిల ఆదుకుంటున్నయని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ కె రవి పేర్కొన్నారు. కృష్ణ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాల పనితీరు మరియు మందులను పరిశీలించారు. 108 అంబులెన్స్ లో ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలను అందిస్తున్నామని ప్రమాద బాధితులను ఆపదలో ఉన్న వారిని వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నామని పేర్కొన్నారు.102 అమ్మఒడి అంబులెన్సులు గర్భిణీ స్త్రీలను ప్రసవ పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తిరిగి ఇంటికి చేర్చడం జరుగుతుంది ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన తర్వాత తల్లి బిడ్డలను ఇంటిదగ్గర ఉచితంగా దించడం జరుగుతుంది, ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాక్సినేషన్ కోసం అమ్మఒడి వాహనాలను ఉపయోగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 108 మరియు 102 అంబులెన్స్ ద్వారా ప్రజలకు వైద్య సహాయాన్ని అందిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ సునీల్ కుమార్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శివ రాజు పైలెట్, అనిల్ పాల్గొన్నారు.

# ఎన్నికల కౌంటింగ్‌లో ఆర్వోల పాత్ర కీలకం





## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 (జనం సాక్షి ): మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ఆర్వో లు, సూపర్వైజర్లు, అసిస్టెంట్ సూపర్వైజర్లు ,మైక్రో అబ్జర్వర్ల పాత్ర చాలా కీలకమని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ ఎన్నికల అధికారులకు సూచించారు. గురువారం వెస్లీ పాఠశాలలోని మున్సిపల్ ఎన్నికల స్ట్రాంగ్ రూమును, కౌంటింగ్ హాలును జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్ , డిఎస్పీ ప్రసన్నకుమార్,ఆర్డీవో రమాదేవితో కలిసి పరిశీలించారు. కౌంటింగ్ సిబ్బందికి పలు సూచనలు,సలహాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. స్ట్రాంగ్ రూమ్ కు పోలీస్ మూడంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వివరించారు.
కౌంటింగ్ రోజు ఆర్వోలు, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు,ఉదయం 5:45 లోపల కౌంటింగ్ కేంద్రంలో ఉండాలన్నారు. కౌంటింగ్ హాలులో ఫోను అనుమతి లేదన్నారు. ఓట్ల లెక్కింపు రౌండ్ల వారీగా, టేబుల్ వారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.కౌంటింగ్ కేంద్రం వద్ద కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,ఆర్వో లు, సూపర్వైజర్లు అసిస్టెంట్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలి

నారాయణపేట ఫిబ్రవరి 12 (జనం సాక్షి): ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి కలిగి మానసికంగా ధృడంగా తయారవ్వాలనీ అడిషనల్ ఎస్పీ రియాజ్ ఉల్ హాక్ అన్నారు. నారాయణ పేట మినీ స్టేడియంలో గురువారం జిల్లా స్థాయి సీఎం క్రీడా పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి బాల్య దశ నుండే క్రీడల పట్ల ఆసక్తి కల్గి ఉండాలని దాని వలన శారీరకంగా మానసిక ధృఢంగా తయారు అవుతారని ఆరోగ్యకర సమాజ నిర్మాణం అవుతుందని తెలపారు.ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ సదాశివారెడ్డి మాట్లాడుతూ..నారాయణపేట జిల్లాలో ముఖ్యమంత్రి ద్వారా క్రీడలశాఖ మంత్రి ఆధ్వర్యంతో స్థానిక ఎమ్మెల్యే పర్నికా రెడ్డి పర్యవేక్షణలో క్రీడల అభివృద్ధి జరుగుతుందని, దానికి అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని తెలిపారు. డి వై ఎస్ ఓ వెంటేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రోత్భలంతో అన్ని క్రీడలలో కూడా రాష్ట్ర, జాతీయ స్థాయి పతకాలు సాధిస్తున్నావని తెలుపారు.ఈ కార్యక్రమం లో సాయంత్రం ఖోఖో మరియు వాలీబాల్ పోటీలలో వాలీబాల్ బాలుర ఊట్కూర్ మండలం బాలికలు గుండుమల్ బాలురు మద్దూర్ బాలికలు కృష్ణ మండల గెలుపొందారు.ఈ కారక్రమంతో ఎస్ జీ ఎఫ్ సెక్రటరి శ్రీనివాస్ రెడ్డి ఏ ఎం సీ డైరెక్టర్




శరణప్ప, సీఎం కప్ ఇంచార్జ్ సాయినాథ్, వ్యాయామ ఉపాధ్యాయులు రత్నయ్య, నర్సిములు, బాల్ రాజ్, వెంకటేష్, వెంకటప్ప, రామకృష్, శ్రీధర్, అనంతసేన, రాజేశ్వరి, పారిజాత, సొమ్మి నర్సింహరెడ్డి, హోరాలి బీరప్ప, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**వ్యవసాయ రైతు వ్యతిరేక విధానాలు నశించాలి**

**దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి**

**ఎన్ పి ఆర్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య**

జనంసాక్షి ఫిబ్రవరి 12 నర్సాపూర్ కేంద్ర ప్రభుత్వ తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానా లు నశించాలంటూ అదేవిధంగా ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని ఎన్ పి ఆర్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అడివయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం నర్సాపూర్ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె సందర్భంగా చిల్డ్రన్స్ పార్క్ నుంచి నర్సాపూర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం. అడివయ్య మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ను కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన విత్తన ,విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు, అంగన్వాడీ వర్కర్స్, వివోఏ, ఆశ వర్కర్స్, మధ్యాహ్నం భోజనం, భవన నిర్మాణ,హమలి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారికి కనీస వేతనం 26000 నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఆశాలకు గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భావన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పరిరక్షించాలని, పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు, కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలని, పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం ప్రతి కార్మికులకు కల్పించాలని కార్మిక హక్కుల రక్షణ కోసం ప్రతి ఒక్క కార్మికులు పోరాటంలో పాల్గొనాలని పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవాల న్నారు ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బీఎస్పీ పార్టీ నాయకులు జనార్దన్ గౌడ్,,. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్నపూర్ణ, నాయకులు నర్సింలు, షకూర్, లింగం, చెంద్రయ్య, నాగరాణి, రాములు, రుబ్బీ తదితరులు పాల్గొన్నారు.



# బైకు అదుపు తప్పడంతో వ్యక్తి మృతి



రేవల్లి ఫిబ్రవరి 12 (జనంసాక్షి) బైకుపై అతివేగంగా వెళ్లి అదుపు తప్పి పక్కన ఉన్న పొలాల్లో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ఏదుల మండలంలోని గొల్లపల్లి గేటు సమీపంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై రజిత తెలిపిన వివరాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలోని వెన్నెచర్ల గ్రామానికి చెందిన ఒంగూరి కురుమూర్తి వనపర్తి నుండి వెన్నెచర్ల కు తన ఏపి 13 క్యు 9971 నంబర్ గల బైక్ పై వెళుతూ మార్గ మధ్యలో గొల్లపల్లి గేట్ దగ్గర 07:30 గంటల సమయంలో ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా నడపడం తో అదుపు తప్పి పక్కన ఉన్న పొలంలో పడిపోయాడు. వెంటనే 108 లో వనపర్తికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 08 గంటలకు మృతి చెందాడు. మృతుని తల్లి తల్లి ఒంగూరి శంకరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు రేవల్లి మండల ఎస్సై రజిత తెలిపారు.

# ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## - రెండు రౌండ్లలో ఫలితాల వెల్లడి




మక్తల్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) : మక్తల్ మున్సిపాలిటీ ఎన్నికల తుది ఫలితాల కోసం సర్వం సిద్ధమైంది. మొత్తం 15 వార్డులకు జరిగిన ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను మిని ఇండోర్ భవనంలో శుక్రవారం ఉదయం 8 గంటల నుండి ప్రారంభం కానుంది. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్, ఎన్నికల అధికారి శ్రీరాములు ఏర్పాట్లను పర్యవేక్షించారు. మొత్తం 15,369 ఓట్లను లెక్కించేందుకు మున్సిపల్ సిబ్బందితో కలిపి 30 మందిని నియమించారు. లెక్కింపు ప్రక్రియను రెండు రౌండ్లలో పూర్తి చేయను న్నట్లు అధికారులు వెల్లడించారు. మొదటి రౌండ్‌లో 1, 2, 3, 5, 7, 8, 11, 13 వార్డుల ఓట్లను లెక్కించనుండగా, రెండో రౌండ్ 4,9,10,12,14,15,16 వార్డులను లెక్కించనున్నారు. ఈ క్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 70 మంది పోలీసు సిబ్బందితో కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పారదర్శక నిబంధనల ప్రకారం లెక్కింపు వేగంగా పూర్తి చేసి, అభ్యర్థుల గెలుపోటములను ఎప్పటికప్పుడు ప్రకటిస్తామని శ్రీరాములు తెలిపారు.

# భవనానికి .. భూమి పూజ

పాపన్నపేట, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):
మండల పరిధి లోని సీతానగరం గ్రామంలో మహిళా సమైక్య భవనానికి గురువారం గ్రామ సర్పంచ్ పాపగారి రాణమ్మ రమేష్ భూమిపూజ చేశారు. ఉపసర్పంచ్ పత్రి సాయిలు,వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

